సాక్షి
శ్రీకాకుళం
మంగళవారం । 9 । జనవరి । 2024



ప్రత్యేక ప్రణాళిక

పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నారు. అందుకు శిక్షణ ఇవ్వనున్నారు.

- 8లో



పలాస చేరుకుంటున్న క్రీడాకారులు

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదికగా మంగళవారం నుంచి సీనియర్ జాతీయ టెన్నీకాయిట్ చాంపియన్ షిప్ (పురుషులు, మహిళలు) జరగనుంది. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారిణులు పలాస వచ్చారు.

సెలవు రోజుల్లో బడులు తెరిస్తే చర్యలు

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రప్రభుత్వం బడులకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఈనెల 9 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు పాటించాలని, 19వ తేదీన బడులు పునఃప్రారంభమవుతాయని జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. సంక్రాంతి సెలవు రోజుల్లో ప్రత్యేక క్లాసుల పేరిట పాఠశాలలు తెరిచినా, క్లాసులు చెప్పించినా, విద్యార్థులను బడులకు పిలిపించినా.. శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

న్యూస్‌రీల్

శ్రీకాకుళంలో జాబ్‌మేళా రేపు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని బలగ ఆస్పత్రి జంక్షన్‌లో ఉన్న డీఎల్‌టీసీ ఐడీఐ శిక్షణ కేంద్రం వేదికగా ఈనెల 10వ తేదీన జాబ్‌మేళా జరగనుందని జిల్లా ఉపాధి అధికారి కొత్తలంక సుధ తెలిపారు. పేటీఎంలో ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 300 పోస్టులు, డీమార్ట్‌లో క్యాషియర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 100 పోస్టులు, రక్ష సెక్యూరిటీలో సెక్యూరిటీ గార్డ్స్ 50 పోస్టుల భర్తీ కోసం ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు కలిగి కనీసం టెన్త్ ఉత్తీర్ణులైన పురుషులు అర్హులని పేర్కొన్నారు. ఆకర్షణీయమైన జీతంతోపాటు ఇతర రాయితీలు, అలవెన్సులు ఉంటాయని ఆమె చెప్పారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు బుధవారం ఉదయం 10.30 గంటలకు తమ బయోడేటాతోపాటు సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలు, ఆధార్‌కార్డుతో నేరుగా డీఎల్‌టీసీ ఐటీఐ శిక్షణ కేంద్రం వద్దకు చేరుకోవాలని ఉపాధి అధికారి సుధ తెలిపారు.

ఏపీ జీవన్‌దాన్ ధ్రువీకరణ పత్రం అందజేత



ఏపీ జీవన్‌దాన్ ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న జేసీ నవీన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: అవయవదానం చేసి చిరస్మరణీయులుగా మిగిలిన వీఆర్‌ఓ మౌనిక, అలాగే వెంకట్ నాయుడు తల్లిదండ్రులకు ఏపీ జీవన్‌దాన్ నుంచి వచ్చి ధ్రువీకరణ పత్రాన్ని జేసీ ఎం.నవీన్ సోమవారం జెడ్పీ సమావేశ మందిరంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి. మీనాక్షి, జెమ్స్ ఆర్‌ఎంఓ ప్రవీణ్ పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దత్తక్షేత్రంలో స్వామీజీ పూజలు



మృత్యుంజయ హోమంలో పాల్గొన్న స్వామీజీ

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళంలోని చిం దత్తనాథ క్షేత్రానికి విచ్చేసిన మైసూర్‌కు చెందిన దత్త పీఠం బాలస్వామి విజయానంద తీర్థ స్వామిజీ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనఘా సమేత దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. అలాగే మృత్యుంజయ హోమం నిర్వహించారు. అనంతరం స్వామీజీ పరివారంతో కలసి విశాఖపట్నం తరలివెళ్లారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, జయలక్ష్మీ మాతృ మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ బడ్జెట్ సమావేశం నేడు

అరసవల్లి: జిల్లా పరిషత్‌లో కీలకమైన వార్షిక బడ్జెట్ సమావేశం స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ ఆర్. వెంకట్రామన్ తెలియజేశారు. జెడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశంలో 2023–24 సవరణ బడ్జెట్‌తో పాటు 2024–25 వార్షిక అంచనా బడ్జెట్ ఆమోదం కోసం చర్చించనున్నారు. సమావేశానికి ఉమ్మడి జిల్లా జెడ్పీ ప్రాదేశిక సభ్యులతో పాటు పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, డ్వామా, విద్యుత్, ఐసిడిఎస్, ఎస్సీ కార్పొరేషన్, మైన్స్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, మత్స్యశాఖ తదితర శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సీఈఓ స్పష్టం చేశారు.

తీరంలో కార్డన్ సెర్చ్

కవిటి: మండలంలోని ఇద్దివానిపాలెం సముద్ర తీర గ్రామంలో సోమవారం ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కవిటి, ఇచ్ఛాపురం, ఇచ్ఛాపురం రూరల్ పోలీస్‌స్టేషన్ల సిబ్బంది, ఎస్‌ఐలతో కలిసి బృందాలుగా విడిపోయి ఈ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దివానిపాలెం తీరంలో వేటకు వెళ్లి వచ్చిన బోట్లు, వలల్ని సీఐ ఈశ్వరచంద్రప్రసాద్ జల్లెడ పట్టారు. ఇద్దివానిపాలెంలో ఇంటింటికీ తిరిగి అక్రమ మద్యం అమ్మకాలపై ఆరా తీసి సోదాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తీర ప్రాంత గ్రామాల రహదారి మార్గంలోనూ, పాన్‌షాపుల్లో సైతం ఈ సోదాలు నిర్వహించారు.

ఆ స్థూపం.. జ్ఞాపకాల రూపం


పసుపు రంగు కంచుకోటను వైఎస్ జగన్ అనే ఒకే ఒక్కడు పునాదులతో సహా పెకలించిన జ్ఞాపకాలకు ఆ స్థూపం సజీవ సాక్ష్యం. రాజకీయ ఉద్దండుల అంచనాలను పటాపంచలు చేస్తూ వైఎస్సార్ కుమారుడు రాసిన నవ చరితకు ఆ కట్టడమే తొలి అక్షరం. విలువలు వదిలేసిన నాటి పాలకులు కలలో కూడా భయపడేలా ప్రజాక్షేత్రంలో ఆయన చేసిన యుద్ధానికి ఆ నిర్మాణం ఓ నిదర్శనం. తన పద ఘట్టనలతో పల్లెపల్లెనూ చైతన్య పరుస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగించిన యాగానికి ఐదేళ్లు పూర్తయ్యాయి. అధికారంలోకి వచ్చాక ప్రజాక్షేత్రంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న ఆయన జనం మనసులు గెలుచుకున్నారు.

- ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు పూర్తి
- నాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తున్న విజయ స్థూపం
- పాదయాత్రతో చరిత్ర సృష్టించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ఇచ్చిన హామీల్లో 98.8 శాతం అమలు

ఇచ్ఛాపురం రూరల్: రాజన్న బిడ్డగా, ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు పూర్తయ్యాయి. 341 రోజుల పాటు 3,648 కిలోమీటర్ల మేర ఆయన సాగించిన పాదయాత్ర ఇచ్ఛాపురంలోనే ముగిసింది. 2017 నవంబర్ 6వ తేదీన ఇడుపులపాయ నుంచి ఆయన పాదయాత్ర ప్రారంభించారు. అడుగడుగునా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుంటూ, ప్రజలకు భరోసా ఇస్తూ 2017, 2018, 2019 సంవత్సరాల్లో పాదయాత్రను కొనసాగించారు. తెలుగుదేశం పార్టీ అడుగడుగునా ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెరవకుండా ఎత్తుకున్న పనిని సమర్థంగా నిర్వర్తించారు. 13 జిల్లాలు, 134 నియోజకవర్గాలు, 231 మండలాలు, 54 మున్సిపాలిటీలు, 13 జిల్లాలు, 8 కార్పొరేషన్లు, 2,516 గ్రామాల గుండా 3,648 కిలోమీటర్ల మేర సాగిన ప్రజా సంకల్పయాత్ర 2019 జనవరి 9న ఇచ్ఛాపురంలో ముగిసింది. ఈ పాదయాత్ర తర్వాత 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో 151 శాసనసభ, 22 లోక్ సభ స్థానాలను వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంది. 2019 మే 30న రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు సంక్షేమం అనే పదానికి పర్యాయపదంగా మారిపోయారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేశారు. పాదయాత్రకు గుర్తుగా లొద్దపుట్టిలో నిర్మించిన విజయ స్థూపం ఆ నాటి కథలను అందరికీ గుర్తు చేస్తోంది.

సమర్థ పాలకుడిగా..

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తెచ్చిన కొత్త వ్యవస్థల దెబ్బకు దళారీలు మాయమయ్యారు. 'కులం చూడం, మతం చూడం, పార్టీలు అసలే చూడం...పేదరికం ఒక్కటే అర్హతకు ప్రామాణికం' అన్నదే నేటి ప్రభుత్వం అజెండా. విద్య, వైద్యం, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గృహాల నిర్మాణం వంటి ఎన్నో సంస్కరణలు అమలవుతున్నాయి. సాంఘిక భద్రతలో భాగంగా ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించే క్రమంలో పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ఆర్థిక సాయం, ఆరోగ్య సంరక్షణ ద్వారా పేదలకు సాయం అందిస్తున్నారు.



ప్రజా సంకల్పయాత్రకు గుర్తుగా లొద్దపుట్టి వద్ద విజయ స్థూపం

చరిత్రలో నిలిచిపోయేలా



నేనున్నానంటూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో పేదలకు భరోసా ఇచ్చారు. మడమ తిప్పను, మాట తప్పను అంటూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజే గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థను ప్రకటించి సంచలన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. చరిత్ర నిలిచి పోయేలా ప్రజా రంజక పాలన సాగిస్తున్న జగనన్న మరో 30 ఏళ్లు సీఎంగా ఉండటం గ్యారెంటీ.

– పిరియా విజయ, జెడ్పీ చైర్‌పర్సన్, శ్రీకాకుళం

సామాజిక న్యాయం కోసం



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నదే సీఎం జగనన్న నమ్మిన సిద్ధాంతం. తాను నమ్మిన సిద్ధాంతాన్ని మాటల్లో చెప్పకుండా చేతల్లో చేసి చూపిస్తున్నారు. ఆయనతో కలసి ప్రజాసంకల్పయాత్రలో పాల్గొనడం ఆనందంగా ఉంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికలకు విజయాలు.

– పిరియా సాయిరాజ్, మాజీ ఎమ్మెల్యే, ఇచ్ఛాపురం సమన్వయకర్త

సంక్షేమానికి పెద్దపీట



వెనుకబడిన ఉత్తరాంధ్ర తలరాతను మార్చేసిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. వలస ప్రాంతంగా పిలిచే నోటితో ఉపాధి కల్పించే స్థాయికి తీసుకువచ్చారు. కిడ్నీ ఆస్పత్రితో పాటు ఇంటింటికి తాగునీరు, పోర్టులు నిర్మాణాలు చేపట్టి దేవుడయ్యారు. ప్రతి కుటుంబానికి మేలు కలిగించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. విజయ స్థూపం సాక్షిగా మళ్లీ ఆంధ్ర ప్రదేశ్‌కు ముఖ్యమంత్రి జగనన్నే.

– నర్తు రామారావు, ఎమ్మెల్సీ, శ్రీకాకుళం

'డ్వాక్రా బజార్ సద్వినియోగం చేసుకోండి'



సిక్కోలు బజార్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ కోరారు. స్థానిక మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సిక్కోలు డ్వాక్రా బజార్‌ను సోమవారం ఆయన సందర్శించారు. 9వ తేదీ వరకు ఈ బజార్ కొనసాగుతుంది. కలెక్టర్ అన్ని స్టాళ్లు పరిశీలించి స్వయం సహాయక సంఘ సభ్యులతో మాట్లాడారు. ఈ బజార్‌లో సరుకులు నాణ్యమైనవిగా ఉన్నాయని, మహిళల ఉత్పత్తులకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్య బలోపేతమే లక్ష్యం

ఎచ్చెర్ల క్యాంపస్: విద్య బలోపేతమే లక్ష్యమని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు చెప్పారు. వర్సిటీ పరిపాలన కార్యాలయంలో 2024 క్యాలెండర్, డైరీలను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం రూ.40 కోట్లతో నిర్మిస్తున్న పరిపాలన భవనం పనులు పరిశీలించారు. వర్సిటీ అకడమిక్, పారిపాలన పరంగా బలోపేతం కావాలంటే అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది సమష్టి పనితీరు అవసరమని తెలిపారు. వర్సిటీలో పూర్తిస్థాయి మౌలిక వసతులపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. జీ+4 నమూనాతో నిర్మిస్తున్న పరిపాలన భవనం పనులు చివరి దశలో ఉన్నాయని, త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్, డాక్టర్ సీహెచ్ రాజశేఖర్‌రావు, వర్సిటీ ఇంజినీరింగ్ అంజిత్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయిబాబా, ఐటిప్ కోఆర్డినేటర్ డాక్టర్ హెచ్.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



వర్సిటీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వీసీ నిమ్మ వెంకటరావు

వైభవంగా గోదాదేవి ధూపోత్సవం



మందస: మందసలోని వాసుదేవుని స్వామి ఆలయంలో గోదాదేవి ధూపోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ముందుగా వాసుదేవ పెరుమాళునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదాదేవి, వాసుదేవునికి తిరువీధి ప్రదక్షిణలు చేశారు. ధనుర్మాస వ్రతంలో భాగంగా 23వ పాశుర విన్నపం చేశారు.

కొబ్బరి రైతులకు శిక్షణ

బూర్జ : కొబ్బరి వృక్ష మిత్రులకు పెద్దపేటలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ కె.భగవాన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బూర్జ, మందస, కోటబొమ్మాళి మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ సంస్థల డైరెక్టర్ నూక సన్యాసిరావు పాల్గొని మాట్లాడారు. కొబ్బరి అభివృద్ధి సంస్థ కొచ్చిన్, కేరళ సౌజన్యంతో కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు.

ఎస్పీ స్పందనకు 29 ఫిర్యాదులు

శ్రీకాకుళం క్రైమ్ : స్పందనలో అర్జీదారుల ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలని, అవి పునరావృతం కాకూడదని ఎస్పీ జీఆర్ రాధిక ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన పోలీసు స్పందన కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 29 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో కుటుంబ తగాదాలు 3, ఆస్తి సంబంధమైనవి 4, మోసపూరితమైనవి 2, పౌరసంబంధాలపై 5, ఇతరత్రా 15 ఉన్నాయి. అర్జీదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో తక్షణమే ఫోన్‌కాల్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. అంతేకాక వ్యయప్రయాసలకోర్చి ఇక్కడకొచ్చి ఫిర్యాదు చేసేకంటే తమ పరిధి పీఎస్‌లోనే స్పందన ఫిర్యాదులు చేసుకోవచ్చని.. ఆ ఫిర్యాదులు తన దృష్టికి వస్తాయని అర్జీదారులకు సూచించారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు విజయ నాగమణికంఠ (సెబ్), జె.తిప్పేస్వామి (అడ్మిన్)లు అర్జీదారుల నుంచి ఫిర్యాదులు అందుకున్నారు.



యువకుని సమస్య వింటున్న ఎస్పీ రాధిక

స్పందనకు 273 వినతులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 273 వినతులు అందాయి. జేసీతో పాటు ప్రత్యేక ఉప కలెక్టర్ జయదేవి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, జెడ్పీ సీఈఓ వెంకట్రామన్ అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణ అనంతరం వివిధ శాఖల్లో అర్జీలపై జేసీ ఆరా తీశారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు శ్రద్ధగా గమనించి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.మీనాక్షి, ఎస్‌ఈ ఇరిగేషన్ డోల తిరుమల రావు, ఏపీసీ సర్వశిక్ష అభియాన్ జయప్రకాశ్, పీడీ డ్వామా చిట్టి రాజు, జిల్లా విద్యాశాఖధికారి వెంకటేశ్వర రావు, డీఎస్‌ఓ వెంకటరమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



స్పందనలో వినతులు స్వీకరిస్తున్న జేసీ నవీన్





సూర్యనమస్కారాలను చేస్తున్న దృశ్యం

సూర్యదేవా నమోస్తుతే

అరసవల్లి ఆదిత్య క్షేత్రం అరుదైన ప్రక్రియకు వేదికగా నిలిచింది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జిల్లా ఆయుష్ శాఖ సోమవారం 400 మందితో సూర్య నమస్కారాలు నిర్వహించా రు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మకర సంక్రాంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సూర్యుడు కొలువైన ఆలయాల్లో సామూహిక సూర్యనమస్కారాల క్రతువు నిర్వహించిందని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ఈఓ వి.హరిసూర్యప్రకాష్‌తో పాటు ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వై.శేఖర్, హార్ట్‌ఫుల్‌నెస్ ఉత్తరాంధ్ర కన్వీనర్ కె.లక్ష్మణరావు, జిల్లా ప్రతినిధి ఎం.సోమశేఖర్, శిక్షకుడు వాసుదేవరావు, స్థానిక యోగా గురువు రామారావు, తంగి స్వాతి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సుధారాణి, పతంజలి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

– అరసవల్లి

రూ.6.81 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం



శ్రీకాకుళం: జిల్లా కేంద్రంలో రూ.6.81 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి, కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఆమోదం తెలిపారు. మొత్తం 33 పనులకు రూపొందించిన అంచనాలను ఆమోదించారు. అరసవల్లిలో రాష్ట్ర ప్రభుత్వం నగర పాలకసంస్థకు కేటాయించిన 2.7 ఎకరాల స్థలానికి రూ. 40 లక్షలతో ప్రహరీ, రూ.11.7 లక్షలతో పీఎన్ కాలనీ, చౌదరి సత్యనారాయణ కాలనీని అనుసంధానం చేస్తూ కల్వర్టు నిర్మాణానికి నిర్ణయించారు. అలాగే చౌదరి సత్యనారాయణ కాలనీలోని సోడా వారి కాలనీలో రూ.10.6 లక్షలతో గ్రావెల్ వేసేందుకు ఆమోదం తెలిపారు. ఏపీహెచ్‌బీ కాలనీలో రూ. 10.6 లక్షలు, కిల్లిపాలేం పరిధిలోని శ్రీనివాస నగర్‌లో రూ.10.7 లక్షలు, ఖాజీపేట పరిధిలోని అరసవల్లి సమీపంలో 13.75 లక్షలతోనూ, దండి వీధి సమీపంలోని ఏపీహెచ్‌బీ కాలనీలో రూ.15.1 లక్షలతోనూ, హయాతీనగరంలోని సెగిడివీధిలో రూ.15.3 లక్షలతోనూ, కిల్లిపాలేం కాలనీలోని రూ. 17.2 లక్షలతో కాలువలను నిర్మించనున్నారు. అలాగే రెడ్డి కిల్లిపాలేంలోని ఎస్సీ వీధిలో రూ.19 లక్షలు, అదే ప్రాంతంలో రూ. 20.25 లక్షలు, బలగ ఏఎస్ఎన్ కాలనీలోని రూ. 22 లక్షలు, తిలక్‌నగర్‌లో రూ. 28.7 లక్షలు, చౌదరి సత్యనారాయణ కాలనీ శివారులో రూ. 31 లక్షలు, సత్యసాయినగర్‌లో రూ. 39.8 లక్షలు, ఇందిరా నగర్ కాలనీలోని మిర్తిబట్టి సమీపంలో రూ. 32.2లక్షలు, సాయినివాస్ ప్రాంతంలో రూ. 21.2 లక్షలు, డీసీసీబీ కాలనీలో రూ. 18.4 లక్షలతో కాలువలు నిర్మించేందుకు అంచనాలు రూపొందించి ఆమోదించారు. అలాగే బాదుర్లపేట రూ. 21.8 లక్షలు, ఎస్‌బీఐ స్టాఫ్ కాలనీ రూ. 14 లక్షలు, పాత్రునివలసలో సమీపంలో రూ. 40 లక్షలు, అదేప్రాంతంలో రూ. 30.2 లక్షలు, బాదుర్లపేటలో రూ.26.25 లక్షలు, హయాతీనగరంలోనూ రూ.21.9 లక్షలతోనూ సీసీ రోడ్లు నిర్మించాలని నిర్ణయించారు. బలగలో రూ.20 లక్షలు, కంపోస్టు కాలనీలో రూ.15.8 లక్షలు, చౌదరి సత్యనారాయణ కాలనీలో రూ.15 లక్షలు, రెడ్డికిల్లిపాలేంలో రూ.12.1 లక్షలతో, గుజరాతీపేటలో రూ.13.0 లక్షలతోనూ సీసీ రోడ్లు నిర్మించేందుకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. త్వరలోనే ఈ పనులకు టెండర్లు వేసి మార్చి మాసాంతం నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. నగరపాలక సంస్థ సాధారణ నిధులతో ఈ పనులను చేపట్టనున్నారు.

క్లుప్తంగా

అచ్చెన్న స్వగ్రామానికి పథకాలు ఇస్తున్నాం



డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు

కోటబొమ్మాళి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్వగ్రామమైన నిమ్మాడ గ్రామానికి పార్టీలకు అతీతంగా ఇప్పటివరకూ రూ.4.69 కోట్ల సంక్షేమ పథకాలు మంజూరు చేశామని జెడ్పీటీసీ దుబ్బ రమణారావు అన్నారు. ఆయన సోమవారం నిమ్మాడ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, సర్పంచ్ కోతి చిన్నారావు, ఈఓపీఆర్డీ బి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

బోధన సిబ్బంది నియామకానికి 11న డెమో

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ప్రారంభించిన నాలుగేళ్ల సమీకృత డిగ్రీ కోర్సులో బోధన సిబ్బంది నియామకానికి ఈ నెల 11న డెమో నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య చెప్పారు. వర్సిటీలో సోమవారం మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి పాలక మండల సమావేశ మందిరంలో ఈ డెమో నిపుణుల పర్యవేక్షణలో ఉంటుందని చెప్పారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యిందని, డెమోకు హాజరయ్యే విద్యార్థులు ఒరిజనల్ ధ్రువీకరణ పత్రాలు, రెండు సెట్ల జిరాక్సులతో హాజరు కావాలని సూచించారు.

నీలమణి దుర్గ హుండీ ఆదాయం రూ.3.98 లక్షలు

పాతపట్నం: ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణి దుర్గ అమ్మవారి హుండీ కానుకల ద్వారా రూ.3,98,599 ఆదాయం లభించిందని ఆలయ ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఈఓ టి.వాసుదేవరావులు తెలిపారు. 55 రోజులకు ఈ ఆదాయం వచ్చిందన్నారు. ఆలయ హుండీని సోమవారం తెరిచి లెక్కించామని, శ్రీకాకుళం సహాయ కమిషనర్ కార్యాలయం పర్యవేక్షకులు జీవీబీఎస్ రవికుమార్ పర్యవేక్షించారని తెలిపారు.

'యాక్ట్ రద్దు చేసే వరకు పోరాడుతాం'

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్–23 రద్దు చేసే వరకు పోరాడుతామని రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు అన్నారు. శ్రీకాకుళం బార్ అసోసియేషన్ భవనంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామారావు మాట్లాడుతూ ప్రస్తుతం న్యాయవాదుల సంక్షేమ నిధి రూ.20 విలువ కలిగిన స్టాంపు డ్యూటీ రుసుంను రద్దు చేయాలని కౌన్సిల్‌కు సిఫార్సు చేశామన్నారు. అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టం–23 అంశంపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో రిట్ పిటీషన్ దాఖలు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయని, అవి ప్రభుత్వం తరపున కౌంటర్ దాఖలు చేసిన తరువాత విచారణ జరుగుతుందని చెప్పారు. అంతవరకు లాయర్లు విధులకు హాజరు కావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

టెక్కలి రూరల్: స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సదాశివుని వెంకటేష్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. టెక్కలి ఎస్ఐ–2 రమేష్ బాబు తెలిపిన వివరాలు ప్రకారం.. స్థానిక ఎస్‌టీఆర్ కాలనికి చెందిన వెంకటేష్ పలాస నుంచి ద్విచక్రవాహనంపై టెక్కలి వైపు వస్తుండగా స్థానిక నాలుగురోడ్లు జంక్షన్ వద్ద వెనుక నుంచి వచ్చిన డంపర్(లారీ) ఢీకొనడంతో గాయాలయ్యాయి. అతడిని స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు.



వజ్రపుకొత్తూరు రూరల్: పెదవంక పాఠశాలలో సర్పంచ్ బత్తిని స్వజన లక్ష్మీనారాయణ సమక్షంలో సంక్రాంతి సంబరాలు

గుండె నిండుగా.. పెద్ద పండుగ

సర్కారు బడుల్లో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. పిల్లలు సంప్రదాయ వేషధారణల్లో అలరించారు. భోగి మంటలు వేసి, హరిదాసులతో కీర్తనలు పాడించి పండగను ఘనంగా నిర్వహించారు.



ఇచ్ఛాపురం : పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



శ్రీకాకుళం రూరల్: కిల్లిపాలెం ప్రాథమిక పాఠశాలలో హరిదాసులకు బియ్యం వేస్తున్న విద్యార్థులు

రాగాల పల్లకిలో..

- సూపర్ సింగర్ పోటీల్లో వీఎన్ పురం యువకుడు వెంకటేష్
- డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ సంగీత సాధన
- పాట విని పరవశించిపోతున్న తల్లిదండ్రులు



వెంకటేష్ ఇల్లు

నరసన్నపేట: అతి సామాన్య కుటుంబ నేపథ్యం, ఏదో ఒక పనిచేస్తే గానీ పూట గడవని పరిస్థితి, పెద్ద పెద్ద కలలు కనడం కూడా సాహసమే అనుకునే మానసిక స్థితి.. అయినా ఆ యువకుడు అవరోధాలు దాటాడు. సరాగాల సాయంతో స్వప్నాలను సాకారం చేసుకుంటున్నాడు. శ్రీకాకుళంలోని ఓ



తల్లిదండ్రులు ఆటకేశం, లక్ష్మి

మారుమూల పల్లె నుంచి ప్రస్థానం మొదలుపెట్టి మా టీవీలో సూపర్ సింగర్ కాంటెస్ట్‌లో పాల్గొని అబ్బురపరిచాడు. నరసన్నపేట మండలంలోని వీఎన్ పేట గ్రామానికి చెందిన తుంగాన వెంకటేష్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాడు. ఈ పోటీల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ అలరిస్తున్నాడు.

డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ..

నరసన్నపేటలోని ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన వెంకటేష్ పొట్టకూటి కోసం విశాఖ జిల్లా మధురవాడలో డెలివరీ బాయ్‌గా చేరాడు. ఆ పనిచేస్తూనే మధురవాడలో ఉన్న శారదా దేవి వద్ద ఖాళీ సమయాల్లో సంగీతం నేర్చుకున్నాడు. మూడు నెలల కిందట సూపర్‌సింగర్ ఆడిషన్‌కు వెళ్లి ఎంపికయ్యాడు. శ్రీకాకుళం యాసలో మాట్లాడుతూ చక్కగా పాటలు పాడుతూ అందరి దృష్టిలో పడ్డాడు. చిన్నతనం నుంచి పాటలు పాడే అలవాటు ఉన్న వెంకటేష్ ఇంత పెద్ద వేదికపై పాటలు పాడడం, టీవీలో కనిపిస్తుండడంతో తల్లిదండ్రులు ఆటకేశం, లక్ష్మి సంబరపడిపోతున్నారు. తమ ఊరిలోని జానపద కళాకారుడు సరిపల్లి జగన్‌తో పాటలు పాడేవాడని, అప్పటి నుంచి ఎన్నో ఆర్కెస్ట్రాల్లో పాల్గొన్నాడని గుర్తు చేసుకుంటున్నారు. టీవీలో వెంకటేష్ పాడుతుంటే చాలా ఆనందంగా ఉందని తల్లిదండ్రులు చెబుతున్నారు.



సూపర్ సింగర్ పోటీల్లో సత్తా చాటుతున్న వెంకటేష్

విజేత కావాలని ఉంది

ఆడిషన్‌లో సెలెక్టయ్యి సూపర్ సింగర్ పోటీల్లో పాల్గొంటున్నాను. ఈ పోటీల్లో విజేతలుగా నిలవాలన్నదే నా లక్ష్యం. సూపర్‌సింగర్ జడ్జీలుగా ఉన్న సింగర్ మంగ్లీ నాకు అవకాశం ఇస్తానని మాట ఇచ్చారు. రాహుల్ సిప్లిగంజ్ సంగీతం నేర్చుకోవడానికి రూ.లక్ష సాయం చేశారు. వారికి కృతజ్ఞుడిగా ఉంటాను. మరింతగా సంగీతం అభ్యసన చేస్తాను. నన్ను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు సోదరుడు రమేష్‌కు, గ్రామస్తులకు పాదాభివందనం చేస్తున్నాను.

– వెంకటేష్, గాయకుడు

సచివాలయ వ్యవస్థతో పాలనలో మార్పు



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: సచివాలయ వ్యవస్థ రాకతో పాలనలో అనేక మార్పులు వచ్చాయని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మండలంలోని వాడాడలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. మండల కేంద్రం, జిల్లా కేంద్రం చుట్టూ తిరగాల్సిన పని లేకుండా మీ గ్రామంలో ప్రభుత్వ సేవలు పొందేలా సచివాలయ వ్యవస్థ పనిచేస్తోందన్నారు. పథకాల అమలులో అవినీతి లేకుండా చేయడం జరిగిందన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ తిరగాల్సిన పని ఉండేదని, ఇప్పుడు ఆ అవస్థ లేదని తెలిపారు. అప్పట్లో ఇంటికి పార్టీ జెండా కట్టాలని చెప్పేవారన్నారు. ఎన్నో హామీలు ఇచ్చి గాలికి వదిలేశారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాకే జవాబుదారీతనం పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ సుంకాన సురేష్, బిన్నాడ తేజ, పార్టీ మండల కన్వీనర్ పీస గోపి, ముంజేటి కృష్ణమూర్తి, అందవరపు బాలకృష్ణమూర్తి, ముద్దాడ గోవిందరావు, ఊట అప్పలనాయుడు, బిన్నాడ తేజ, గురువు అప్పలనాయుడు, కంచు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఐలకు బదిలీలు

శ్రీకాకుళం క్రైమ్: విశాఖపట్నం రేంజి కార్యాలయం నుంచి 29 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం చేసినట్లు డీజీపీ హరికృష్ణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ రేంజి వీఆర్‌లో ఉన్న పది మంది సీఐలను విశాఖ సిటీకి ఏడుగురిని, విజయనగరం జిల్లాకు ఒకరు వీఆర్, మరొకరిని ట్రాఫిక్‌కు అలాగే అనకాపల్లి జిల్లా పరవాడకు ఒకరిని కేటాయించారు. అలాగే విశాఖ సిటీ నుంచి విశాఖ వీఆర్‌కు ఒకరిని, శ్రీకాకుళం వీఆర్‌లో ఉన్న ఒకరిని విశాఖపట్నం సిటీకి, విశాఖ సిటీలో ఒకరిని శ్రీకాకుళం వీఆర్‌కు బదిలీ చేశారు.

ఇన్‌స్పెక్టర్	ప్రస్తుత ప్రాంతం	బదిలీ ప్రాంతం
జి.దుర్గాప్రసాద్	విశాఖ రేంజి వీఆర్	విశాఖ సిటీ
ఎస్.విద్యాసాగర్	విశాఖ రేంజి వీఆర్	విశాఖ సిటీ
సీహెచ్ ప్రసాద్	విశాఖ రేంజి వీఆర్	విశాఖ సిటీ
టి.సీతారాం	విశాఖ రేంజి వీఆర్	విశాఖ సిటీ
సీహెచ్ శ్రీనివాసరావు	విశాఖ రేంజి వీఆర్	విశాఖ సిటీ
పి.శోభన్‌బాబు	విశాఖ రేంజి వీఆర్	విశాఖ సిటీ
ఎస్.రామకృష్ణ	విశాఖ రేంజి వీఆర్	విశాఖ సిటీ
బి.రమణమూర్తి	విశాఖ సిటీ	శ్రీకాకుళం వీఆర్
టి.వి.తిరుపతిరావు	విజయనగరం రూరల్	విశాఖ సిటీ
కె.రామారావు	విశాఖ సిటీ	విజయనగరం 2టౌన్
ఆర్‌ఈసీహెచ్ ప్రసాద్	ఇచ్ఛాపురం (శ్రీకాకుళం)	విశాఖ సిటీ
టి.ఇమ్మాన్యుయల్‌రాజు	టాస్క్‌ఫోర్స్(శ్రీకాకుళం)	ఇచ్ఛాపురం(శ్రీకాకుళం)
సీహెచ్ సూరిబాబు	డీసీఆర్బీ (శ్రీకాకుళం)	టాస్క్‌ఫోర్సు(శ్రీకాకుళం)
జి.సోమశేఖర్	విశాఖ సిటీ	డీసీఆర్బీ (శ్రీకాకుళం)
పి.శ్రీనివాసరావు	శ్రీకాకుళం 2టౌన్	విశాఖ సిటీ
జి.ఉమామహేశ్వరరావు	విశాఖ సిటీ	శ్రీకాకుళం 2టౌన్
ఎస్.బాలసూర్యారావు	విశాఖ రేంజి వీఆర్	పరవాడఎల్‌వో(అనకాపల్లి)
పి.ఈశ్వరరావు	పరవాడ ఎల్‌వో(అనకాపల్లి)	కాశీబుగ్గ రూరల్(శ్రీకాకుళం)
జి.శంకరరావు	కాశీబుగ్గరూరల్ (శ్రీకాకుళం)	అనకాపల్లి టౌన్
టి.శ్రీను	అనకాపల్లి ట్రాఫిక్	సైబర్‌సెల్ (శ్రీకాకుళం)
ఎన్‌హెచ్‌వీ నంద్	విజయనగరం 2టౌన్	కాశీబుగ్గ టౌన్(శ్రీకాకుళం)
జి.నిర్మల	విశాఖ సిటీ	డీటీసీ (శ్రీకాకుళం)
డి.నవీన్‌కుమార్	కాశీబుగ్గ టౌన్(శ్రీకాకుళం)	పాడేరు అర్బన్(అల్లూరిజిల్లా)
పి.రంగనాధం	విశాఖ వీఆర్	విజయనగరం ట్రాఫిక్
బి.వి.జగన్నాధరాజు	విశాఖ వీఆర్	విజయనగరం వీఆర్
కె.అశోక్‌కుమార్	విశాఖ సిటీ	టాస్క్‌ఫోర్స్(విజయనగరం)
టి.వి.విజయ్‌కుమార్	విశాఖ సిటీ	సైబర్‌సెల్ (విజయనగరం)
ఎం.అప్పారావు	విశాఖ సిటీ	సీసీఎస్(పార్వతీపురం–మన్యం)
బిఎండీ ప్రసాద్	విశాఖ సిటీ	సైబర్‌సెల్(పార్వతీపురం–మన్యం)

ప్రత్యేక ప్రణాళిక.. ప్రగతికి నివేదిక

- పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- నేటి నుంచి జిల్లా వనరుల కేంద్రంలో అనుబంధ అధికారులు, సిబ్బందికి శిక్షణ
- 29లోగా అన్ని పంచాయతీల్లో జీపీడీపీ ఆమోదాలకు షెడ్యూల్

అరసవల్లి: పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపుదిద్దుకోనున్నాయి. ఈ మేరకు జిల్లా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా షెడ్యూల్‌ను విడుదల చేసింది. జిల్లాలో ఈ నెల 17 నుంచి 24 వరకు గ్రామ పంచాయతీల స్థాయిలో.. ముసాయిదా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (డ్రాఫ్ట్ జీపీడీపీ) తయారు చేసే ప్రక్రియను చేపట్టాలని మార్గదర్శకాలు విడుదలయ్యాయి. ఇందుకోసం సంబంధిత శాఖాధికారులకు మంగళవారం నుంచి రెండు రోజుల పాటు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా పరిషత్ సీఈఓ ఆర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, డీపీఆర్‌సీ కోఆర్డినేటర్ పి.వెంకట్రాజుల బృందం సమాలోచనలు చేసింది.

షెడ్యూల్ ఇలా..

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు కోసం ఈ నెల 9, 10 తేదీల్లో ఎంపీడీఓ, ఈఓపీఆర్డీలు అనుబంధ శాఖల అధికారులకు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో శిక్షణను ఇవ్వనున్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు, ఫ్రంట్‌లైన్ వర్కర్స్, సర్పంచ్‌లు, ఫంక్షనల్ కమిటీలకు, మండల స్థాయిలో రెండేసి రోజుల పాటు ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు పంచాయతీ స్థాయిలో ముసాయిదా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేసేందుకు షెడ్యూల్ ప్రకటించారు. అనంతరం ఈనెల 25 నుంచి 27 లోగా జీపీడీపీ (2024–25) ఆమోదానికి అన్ని గ్రామపంచాయతీల్లో రెండో గ్రామ సభ నిర్వహణ, అలాగే 27 నుంచి 28వ తేదీ వరకు మండల స్థాయి కమిటీగా ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ, పంచాయతీరాజ్ ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో పాటు ఇతర శాఖల మండల అధికారులతో స్క్రూటినీ, అనంతరం 28, 29 తేదీల్లో గ్రామ పంచాయతీ తీర్మానం ఆమోదం, ఇలా ఆమోదించిన ప్రణాళికలు (జిపిడిపి) ఇ–గ్రామ్‌స్వరాజ్ పోర్టల్‌లో ఈనెల 31లోగా అప్‌లోడ్ చేయాలని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. తర్వాత వచ్చే నెల ఫిబ్రవరి 1 నుంచి 29వ తేదీలోగా మండల స్థాయిలో బ్లాక్ డెవలప్‌మెంట్ ప్లాన్ (బిపిడిపి) తయారు చేసి, అలాగే మార్చి 1నుంచి 31వ తేదీలోగా జిల్లా పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (డిపిడిపి)ను తయారు చేసి ఇ–గ్రామ్‌స్వరాజ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయించాలనేలా షెడ్యూల్‌ను తయారు చేశారు.

తొమ్మిది అంశాలే ప్రామాణికంగా..

గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడేలా తొమ్మిది అంశాలను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు గుర్తించారు.

- పేదరికం లేని మెరుగైన జీవనోపాధులు కలిగిన గ్రామం
- ఆరోగ్యవంతమైన గ్రామం
- బాలల స్నేహపూర్వక గ్రామం
- నీటి సమృద్ధి కలిగిన గ్రామం
- పరిశుభ్రం, పచ్చదనం కలిగిన గ్రామం
- స్వయం సమృద్ధితో కూడిన మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామం
- సామాజిక న్యాయం, సామాజిక భద్రత కలిగిన గ్రామం
- సుపరిపాలనతో కూడిన గ్రామం
- మహిళా స్నేహపూర్వక గ్రామం

ఈ తొమ్మిది అంశాలే ప్రామాణికంగా జిల్లాలో గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకుంటే తద్వారా మండలం, జిల్లా, రాష్ట్రం, కేంద్ర స్థాయిలో గ్రామీణాభివృద్ధికి ప్రత్యేకత రానుంది.

సమగ్రాభివృద్ధికి అనువుగా శిక్షణ



పంచాయతీల సమగ్ర అభివృద్ధికి వీలుగా అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసేందుకు అనుబంధ అధికారులు, సిబ్బందికి విడతలు వారీగా ఈనెల 9 నుంచి 18వ తేది వరకు శిక్షణలను ఇవ్వనున్నాం. జెడ్పీ సీఈఓ, డీపీఓ ఆదేశాల ప్రకారం గ్రామాభివృద్ధికి ప్రామాణికాలుగా గుర్తించిన తొమ్మిది అంశాలతో పాటు ఆర్థిక వ్యవహారాలు, ఆదాయ వనరులు తదితర అంశాలపై అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నాం.

– పి.వెంకటరాజు, డీపీఆర్‌సీ జిల్లా కోఆర్డినేటర్.



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, ఇంటి నెం.8, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, సింహ ద్వారం దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం-532005

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది.25.01.2024 గురువారం ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి బ్రాంచి ఆవరణలలో బహిరంగ వేలం వేయబడును. వేలం వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించిన ఎడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

క్ర.సం	బ్రాంచి పేర్లు	ఋణగ్రహీతల పేర్లు	ఖాతా నెంబ.	ఎన్‌పిఏ తేది
1)	బారువ బ్రాంచ్	శ్రీ షష్ఠి నాగేశ్వర రావు, తండ్రి. షష్ఠి సూర్యనారాయణ, చిన్నబడపల్లి గ్రామం, సువర్ణపురం పోస్ట్, సరియపల్లి, సువర్ణపురం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532243.	211216540000519	25.09.2023
	హరిపురం బ్రాంచ్		296230100017830	25.09.2023
2)	హరిపురం బ్రాంచ్	శ్రీ సాలిన చిరంజీవి, తండ్రి. లచ్చయ్య, డి.నెం.131, సువర్ణపురం గ్రామం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532243	296216540000508	31.05.2023
3)	ఉమెన్స్ బ్రాంచ్	శ్రీ కొమ్మూరు రామకృష్ణ, తండ్రి. కె. రామారావు, ఇంటి నెం. 10-3, ఇందిరా నగర్ కాలనీ, గోవింద్ నగర్, శ్రీకాకుళం-532001.	018630100068719	17.10.2023
			018630100068728	17.10.2023
4)	ఉమెన్స్ బ్రాంచ్	శ్రీమతి జయశ్రీ, ప్లాట్ నెం. 25, రాజీవ్ నగర్ కాలనీ, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532185.	018630100065873	26.10.2023

నియమ నిబంధనలు : 1) వేలంలో పాల్గొనువారు వారి కె.వై.సి పత్రములు సమర్పించవలెను. 2) రూ.5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు చెల్లించవలెను. 3) వేలంలో సక్సెస్‌ఫుల్ బిడ్డరు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో అన్‌సక్సెస్‌ఫుల్ బిడ్డరు వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 6) బిడ్ సొమ్ము పై జి.ఎస్.టి. సొమ్ము అదనము.

తేది : 08.01.2024, స్థలం : శ్రీకాకుళం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వు



వజ్రపుకొత్తూరు రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే అవ్వా తాతల ముఖాల్లో చిరునవ్వులు సాధ్యమని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. నువ్వలరేవులో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పని నేతగా సీఎం వైఎస్ జగన్ ఆదర్శంగా నిలిచారని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అమ్మఒడి, రైతు భరోసా, ఆసరా, మత్స్యకార భరోసా, విద్యా దీవెన, వసతి దీవెన, చేయూత, చేదోడు వంటి పథకాలన్నీ అందుతున్నాయని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు పాలన దాచుకో..దోచుకో అన్న చందంగా సాగిందని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని ఓడించి భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, సర్పంచ్ మువ్వల యజ్ఞా, ఉప సర్పంచ్ దేవా, ఎంపీటీసీలు త్రినాథ్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు